కంచి ధర్మవరం పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ.

ఉదయం

విజయవాడ
గురువారం
16—1—1975
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 281
పుటలు : 6
వెల : 25 పైసలు

అందమైన ఉంగరాలు
స్వచ్ఛమైన వజ్రాలు
బా పాలాల్ & కంపెనీ
నగల తయారీదారులు, రత్నాల వ్యాపారులు, విజయవాడ-3.

గోదావరిబరాజ్‌కు ఐ.డి.ఏ.నుంచి 450 లక్షల డాలర్ల ఋణ సహాయం: ఈ నెలలోనే ప్రకటన

"వేదికకింద స్వయంగా పరీక్షించిగాని ఆయన వేదిక అలంకరించరు ఎప్పుడూ !!"

న్యూఢిల్లీ, జనవరి 15 : ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి బరాజ్ నిర్మాణం కోసం అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (ఐ. డి. ఏ) వారు ఈ నెలలోనే 450 లక్షల డాలర్ల మేరకు ఋణ సహాయాన్ని ప్రకటించగలరని ఆశిస్తున్నారు.

1975లో భారతదేశంలోని పరిశ్రమలకు అవసరమయిన యంత్ర సామగ్రి, ముడి పదార్థాలు మొదలయిన వాటిని దిగుమతి చేసుకోవడం కోసం ప్రపంచ బ్యాంకు బృందంనుంచి 20 కోట్ల డాలర్ల మేరకు తేలికపాటి షరతులతో ఋణాన్ని పొందడానికి సంబంధించిన సంప్రదింపులు పూర్తయినాయి.

ఇందులో 10 కోట్ల డాలర్ల ఋణ సహాయాన్ని ఈ వెలాఖరున ప్రకటించగలరని కొంటున్నారు. దిగుతా సొమ్మును సరిచేసి పునఃభర్తీ పథకం అమలు ప్రారంభమయి నప్పుడు ప్రకటన చేస్తారు. గోదావరి బరాజ్ కోసం యిచ్చే 450 లక్షల డాలర్ల సహాయంలోను, దిగుమతుల కోసం ఈ నెలలో ప్రకటించే 10 కోట్ల డాలర్ల సహాయంలోను 1975 జూన్‌తో ముగిసే లక్ష్మిక సంవత్సరంలో ప్రపంచ బ్యాంకు బృందం భారత్‌కు యిచ్చే ఆర్థిక సహాయం మొత్తం 55.10 కోట్ల డాలర్లు అవుతుంది.

ఇందులో అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నుంచి 44.20 కోట్ల డాలర్ల సహాయం లభిస్తుంది. పుర్వూరు సహకార ఎరువుల కర్మాగారానికి ప్రపంచ బ్యాంకు నుంచి 10.90 కోట్ల డాలర్ల సహాయం అందుతోంది.

భారతీయ ఆర్థిక సంవత్సరాన్ని (1974—75) సరిగణనలోకి తీసుకున్నట్లయితే ప్రపంచ బ్యాంకు బృందం నుంచి భారత్‌కు అందే సహాయం మొత్తం 75.30 కోట్ల డాలర్లు అవుతుంది. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నుంచి 60 కోట్ల డాలర్ల ఋణసహాయం అందవచ్చునని ప్రపంచ బ్యాంకు సూచనప్రాయంగా తెలియజేసింది.

—:o:—



భారత్-పాక్‌ల మధ్య నౌకా రవాణా పునరుద్ధరణ : ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, జనవరి 15 : 1965లో యుద్ధం జరిగిన తరువాత రెండు దేశాల మధ్య రద్దు అయిన నౌకా రవాణా సర్వీసులను భారత, పాకిస్తాన్ దేశాలు ఫిబ్రవరి 15వ తేదీ నుంచి పునరుద్ధరించుకుంటాయి.

ఈ మేరకు కుదిరిన ఒక ఒప్పందంపై భారత, పాకిస్తాన్ ప్రతినిధివర్గాల నాయకులు నేడు ఇక్కడ సంతకాలు చేశారు. భారత నౌకా రవాణా విషయాల శాఖ కార్యదర్శి శ్రీ ఎం. రామకృష్ణయ్య భారతదేశం తరపున పాకిస్తాన్ కమ్యూనికేషన్స్ శాఖ కార్యదర్శి శ్రీ కె. టి. కిద్వాయ్ పాకిస్తాన్ తరపున సంతకాలు చేశారు.

రెండు దేశాల మధ్య సంబంధాలను క్రమేపీ పునరుద్ధరించుకుని, మామూలు స్థాయికి తెచ్చుకోవడంకోసం సిమ్లాలో కుదుర్చుకున్న ఒప్పందంలోని అంశాన్ని అనుసరించి ఈ ఒప్పందం రూపొందింది.

ఒక దేశం వాణిజ్య నౌకలు రెండవ దేశానికి చెందిన రేవులలో ప్రవేశించడంపై ప్రస్తుతం ఉన్న ఆంక్షలను ఫిబ్రవరి 15వ తేదీ నుంచి రద్దు చేసుకోవడానికి, సమానత, పరస్పర ప్రయోజనం ప్రాతిపదికగా నేరుగా నౌకా రవాణా సదుపాయాలను పునరుద్ధరించుకొనేందుకు ఈ ఒప్పందం క్రింద రెండు దేశాల ప్రభుత్వాలు అవసరమైన చర్యలు తీసుకుంటాయి.

వాణిజ్య నౌకలు ఈ రెండు దేశాలలో ఏ ఒక దేశం చట్టాలు, నిబంధనలకు లోబడి రెండు దేశాల మధ్య సరుకులను రవాణా చేయవచ్చు. సరుకులు ఎత్తుకునే విషయంలోనూ, సాలుసరి ప్రాతిపదికపై సరుకు రవాణా ఆదాయం విషయంలోనూ సమాన మార్గాన్ని అనుసరించి, రెండు దేశాల రేవుల మధ్య సరుకు రవాణా జరుగుతుంది. రెంటిలో ఏ దేశానికి చెందిన నౌకరైనా ఒక దేశంలోని రేవులనుంచి మరొక దేశానికి వెళ్లవలసిన సరుకులను మాత్రమే ఎత్తుకొంటాయి.

నౌకా రవాణా సర్వీసుల నిర్వహణకు సంబంధించిన విషయాలను సమన్వయపరచేందుకు భారతదేశం తన నౌకా విషయాల డైరెక్టరు జనరల్‌ను (బొంబాయి), పాకిస్తాన్ తన నౌకా, రేవు విషయాల డైరెక్టర్ జనరల్‌ను (కరాచీ) నామినేట్ చేశాయి.

నౌకా రవాణా సదుపాయాల నిర్వహణకు సంబంధించిన విషయాలను గూర్చి చర్చించడానికి వీరు ఇరువురు తమ దేశాలలోని నౌకా సంస్థలను సేరోన్కొంటారు. ఆ సంస్థల ప్రతినిధులు సాధ్యమైనంత త్వరలో ఇరు వర్గాల వారికి వీలైన తేదీని సమావేశమవుతారు.

6 నెలలకు తక్కువ జెయిలు శిక్ష పడిన స్వాతంత్ర్య యోధులకు పింఛనులు

హైదరాబాద్, జనవరి 15 : 6 నెలల కంటే తక్కువ కాలం జెయిలు శిక్ష అనుభవించిన స్వాతంత్ర్య యోధులు కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి పింఛనుకు అర్హులు అవడానికి 6 నెలల కాలం జెయిలు శిక్ష అనుభవించిన స్వాతంత్ర్య యోధులతో సమానంగా పింఛనులు లభించాలని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ స్వాతంత్ర్య యోధుల విభాగం సంకల్పించింది.

ఖమ్మంజిల్లాలో జరిగిన సంతాంతం స్వాతంత్ర్యం కోసం త్యాగం చేసిన స్వాతంత్ర్య యోధులు, కొందరు 6 నెలల కంటే తక్కువ కాలం జెయిలు శిక్ష అనుభవించినట్లు కొన్ని సందర్భాలలో కనుపడుచున్నదని, ఆ నిధారణ సిఫారసు చేయాలని సంకల్పించారు అందుకని, 6 నెలలకు తక్కువ కాలం జెయిలు శిక్ష అనుభవించిన స్వాతంత్ర్య యోధులంతా, ఆధారమైన సర్టిఫికెట్లతో దరఖాస్తులను, కన్వీనరు డాక్టర్ పి. తిరుమలరావుకు (గాంధీ భవన్, హైదరాబాద్) సంపవలసిందిగా తెలియజేయబడింది.

దరఖాస్తులను పరిశీలించి, రాష్ట్రప్రభుత్వానికి ప్రతిపాదనను సమర్పించవలసి ఉన్నదని లక్ష్యత గలిగిన కేసులన్నిటిని సానుభూతితో పరిశీలించుటకు, రాష్ట్రప్రభుత్వం వాగ్దానం చేసి ఉన్నది. శీఘ్రమైన చర్యలు జరుపబడుతున్నవి గనుక, అవసరమైన సర్టిఫికెట్లతో దరఖాస్తులను పి. సి. సి. కి ఎంపాలని తెలియజేయబడింది.

4వ టెస్టులో భారత్ ఘనవిజయం

మద్రాసు, జనవరి 15 : భారత్, వెస్టిండీస్‌ల మధ్య ఇక్కడ చిదంబరం స్టేడియంలో జరిగిన నాల్గవ క్రికెట్ టెస్టులో భారత్ జట్టు నేడు వెస్టిండీస్‌పై 100 పరుగుల తేడాతో ఘన విజయాన్ని సాధించింది. దీనితో ఇంత వరకు జరిగిన నాలుగు టెస్టులలో రెండు జట్టు బలం సరి సమానమయింది. మొదటి రెండు టెస్టులను వెస్టిండీస్ గెలుచుకున్నది. కలకత్తా టెస్టును, మద్రాసు టెస్టును భారత్ గెలుచుకున్నది. ఇక బొంబాయిలో జరిగే అఖరి టెస్టు అమీతుమీ తేల్చేది అవుతుంది.

మద్రాసు టెస్టులో భారత్‌జట్టు విజయానికి యువబ్యాట్స్‌మన్‌లు విశ్వనాథ్, గయక్వాడ్, ఘావ్రీ, స్పిన్‌బవుల్లు ప్రసన్నవేంకట్, చంద్రశేఖర్ లు ముఖ్య కారకులని చెప్పవచ్చు.

ఈ టెస్టులో గెలవడానికి రెండవ ఇన్నింగ్స్‌లో 254 పరుగులు చేయవలసి ఉన్న వెస్టిండీస్ జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో 154 పరుగులకే అవుటయిపోయింది.

ప్రసన్న నాలుగు వికెట్లను, జేడీ, మూడు వికెట్లను, చంద్రశేఖర్ రెండు వికెట్లను పడగొట్టారు. భోజన విరామ సమయం తర్వాత 48 నిముషాలకే వెస్టిండీస్ జట్టు వోడిపోయింది.

స్కోరు వివరాలు—భారత్ మొదటిఇన్నింగ్స్ 190, వెస్టిండీస్ మొదటి ఇన్నింగ్స్ : 192, భారత్ రెండవ ఇన్నింగ్స్—256, వెస్టిండీస్ రెండవ ఇన్నింగ్స్—ఫ్రెడరిక్స్—19, (గ్రీనిడ్ 17, గిల్స్—3, కాల్లీచరన్—1, (రన్‌అవుట్) —51, రిచర్డ్స్—2, లాయిడ్—7, ముర్రే 18, జూలియన్ (నాట్ అవుట్)—14, బాయిస్—4, హోల్డర్—4, రాబర్ట్స్ 0, ఆదనం—15 మొత్తం 154.

వికెట్ల పతనం 1—32, 2—45, 3—62, 4—65, 5—85, 6—125, 7—133, 8—138, 9—152.

బవులింగ్ వివరాలు— ఘావ్రీ—2—0, 13—0, మదన్‌లాల్ 2—0, 5—0, ప్రసన్న 24—8—41—4, జేడీ 19—8—29—3, చంద్రశేఖర్ 20—6—51—2.

ప్రేక్షకుల హర్షాతిశయం

భారత జట్టు గెలవడంతోనే ప్రేక్షకుల సంతోషానికి పట్టుపగ్గాలు లేకుండా పోయింది. బాణసంచాలు కాల్చారు. కారు హారన్లు చెవులు చిల్లులుపడేట్లు మోగించారు. కేకలు వేశారు. టపాట్లు కొట్టారు. పాటలు పాడారు. ధ్వనులు చేశారు. ఒకవేళ టామ్మీకి కూడా దిగారు. అయితే పోలీసులు సరాలంలో బోక్కం చేసుకొని నివారించారు.

భారతీయ అటగాండ్రు మెదిలియన్ బుట్టూరా తిరిగి ప్రేక్షకులకు ప్రత్యభివాదం చేశారు.

భారత్ రెండవఇన్నింగ్స్

భారత్ జట్టు నిన్న తన రెండవ ఇన్నింగ్స్‌లో 256 పరుగులుతీసి వెస్టిండీస్ జట్టు మీద 254 పరుగుల ఆధిక్యతను సంపాదించింది.

గుండప్ప విశ్వనాథ్, అంశుమన్‌గయక్వాడ్, కేర్పాన్‌ఘావ్రీ నిన్న బ్రహ్మాండంగా బ్యాట్ చేసి భారత్‌స్కోరును ఆహ్వానయోగ్య రీతిలో పెంచివేశారు.

రెండవ రోజు ఆట (ఆదివారం) ముగిసే సమయానికి భారత్‌జట్టు 85 పరుగులకే నాలుగు వికెట్లను కోల్పోయింది. నిన్న ఉదయం ఆట ప్రారంభమయినప్పుడు ప్రసన్న బౌల్ట్ అవుటయ్యాడు. దీనితో భారత్ జట్టు కనీసం 200 పరుగులయినా చేయగలదా అన్న సందేహం అందరికీ కలిగింది.అయితే గయక్వాడ్ ప్రతిభావంతంగా బ్యాట్ చేసి 80 పరుగులు సాధించాడు. అలాగే విశ్వనాథ్, ఘావ్రీలు కూడా తమ బ్యాటింగ్ ప్రతిభతో భారత్ స్కోరును పెంచివేశారు. విశ్వనాథ్ వ్యక్తిగతంగా సాధించిన స్కోరు తక్కువే కావచ్చు. కాని అతికీలకమయిన దశలో అతడు 225 నిముషాలసేపు అవుట్ కాకుండా నిలబడగలిగాడు. అతడు సాధించిన 46 పరుగుల కోసం వెస్టిండీస్ బవులర్లు 200 సార్లు బంతిని వేయవలసి వచ్చింది. అతడు ఆట ప్రారంభించిన 130 నిముషాల తర్వాత అతడికి మొదటిసారి (నాలుగు పరుగులు) లభించింది.

కలకత్తా టెస్టులో పరుగున 36, 4 పరుగులు తీసిన గయక్వాడ్ విశ్వనాథ్‌కు మంచి జోడీగా నిలిచి వెస్టిండీస్ బవులర్లకు ఆటకట్టించాడు. విశ్వనాథ్, గయక్వాడ్ కలిసి 15 నిముషాలు ఆడి 33.1 హోవర్లలో 93 పరుగులు సాధించారు. గయక్వాడ్ వ్యక్తిగతంగా 10 పోర్లు కొట్టి 258 నిముషాలలో 80 పరుగులు సాధించాడు. అయితే దురదృష్టవశాత్తు అతడు రన్‌అవుట్ అయ్యాడు.

ఘావ్రీ ఆరు పోర్లతో 35 పరుగులు సాధించి అవుట్ కాకుండా ఉన్నాడు. గయక్వాడ్ అవుటయిన తర్వాత భారత్‌కు మరో రెండు వికెట్లు పడిపోయాయి కాని స్కోరు మాత్రం 256 దగ్గరే నిలిచి వున్నది. ఘావ్రీకి మంచి జోడీ దొరికి వుంటే ఈ స్కోరు యింకా పెరగ దానికి అవకాశం ఉండేదని పరిశీలకులు అభిప్రాయపడ్డారు.

నిన్న ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ జట్టు ఒక వికెట్ నష్టానికి 38 పరుగులు తీసింది.

నేడు భోజన విరామ సమయానికి వెస్టిండీస్ జట్టు ఆరు వికెట్లను కోల్పోయింది. 129 పరుగులు మాత్రమే అబించాయి. భారత స్పిన్ బవులర్లు ప్రసన్న చంద్రశేఖర్ ఈ దశయం బాగా విజృంభించారు. భోజన విరామ సమయానికి ప్రసన్న 38 పరుగులకు మూడు వికెట్లను చంద్రశేఖర్ 33 పరుగులకు రెండు వికెట్లను పడగొట్టారు. అప్పటికి వెస్టిండీస్ జట్టులో కాల్లీచరన్50పరుగులతో అవుట్ కాకుండా ఉన్నాడు.

సభాపతి పదవికి శ్రీ అనగాని అభ్యర్థిత్వం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 15 : రాష్ట్ర శాసనసభ సభాపతి పదవికి మాజీ—మంత్రి శ్రీ అనగాని భగవంతరావు పేరు కాంగ్రెసు పక్షం అభ్యర్థిగా ఆలోచించబడుతున్నట్టు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

శ్రీ భగవంతరావు దృష్టి గుంటూరుజిల్లా నుంచి ప్రస్తుతం మంత్రి ఎవ్వరూ లేరుకనుక దానిపై ఉన్నట్లు కనిపిస్తున్నది. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శ్రీ భగవంతరావు అభిప్రాయాని తెలుసుకుంటున్నట్టు ఉన్నది.

సభాపతి ఎన్నిక జనవరి 28న జరుగుతుంది. శాసన సభ కాంగ్రెసు పక్షం సమావేశం జనవరి 27న జరుగుతుంది. శాసనసభ సమావేశం 27న ప్రారంభం అవుతుంది.

పూర్వసభాపతి పదవి నిర్వహించిన శ్రీ పీడతల రంగారెడ్డి అర్థికమంత్రి అవడంతో, సభాపతిపదవికి కాళీ వచ్చింది.కిందటి సమావేశంలో ఉపసభాపతి శ్రీ రహస్యుద్దీన్‌అలీ అధ్యక్షత స్థానంలో ఉండి కార్యక్రమం నడిపించారు.

మాజీ—మంత్రిణి శ్రీమతి భవనం జయప్రదనిన్నగుంటూరునుంచిహైదరాబాద్ వచ్చారు.ప్రభుత్వానికిగాని, పార్టీకిగాని తమ సేవను ఏ విధంగా ముఖ్యమంత్రి వినియోగించదలచుకుంటే దానికి తాను సిద్ధంగానేఉన్నామని శ్రీ భగవంతరావు నేడు పత్రికల వారికి చెప్పారు.

అమెరికా భారత్‌కు అధిక సహాయం అందజేయలేకపోయే స్థితి: సాక్స్‌బె సూచన

వాషింగ్టన్, జనవరి 15 : అంతర్జాతీయ ఇంధన సంక్షోభం మరింత తీవ్రమవుతున్న కారణంగా, భారత్‌కు అమెరికా అధిక సహాయం అందజేయగల స్థితిలో ఉంటుందా ? అన్నది అనుమానాస్పదమైన విషయమా ? భారత్‌లో అమెరికా రాయబారిగా నియమితులైన జనరల్ వాల్టర్ విలియమ్ సాక్స్‌బె అన్నారు.

అమెరికా, తనకుగల స్వంత ఇబ్బందులు దృష్ట్యా, అధిక సహాయం అందజేయలేక పోవచ్చునని ఆయన అన్నారు.

"రాబోవు కొద్ది సంవత్సరాలలో మాస్వంత సమస్యలతోటే మేము సతమత మవుతూ ఉంటాము. అందువేత ఇతరులకు అధికంగా మేము సహాయపడలేము. మా మీద చాలా తక్కువగా కృషి చేయగలిగాము మా లభిలాష"అని ఆయన నిన్న ఇక్కడ ఒకఇంటర్వ్యూలోమాటాడుతూ అన్నారు.

భారత్—అమెరికాల మధ్య సంబంధాలు మెరుగుపడగలవని తాను విశ్వసిస్తున్నట్లు శ్రీ సాక్స్‌బె చెప్పారు.

ఇంతవరకు విదేశాంగశాఖ అధికారులలోను దవుత్యవేత్తలలోను తాము జరిపిన చర్చలవల్ల, తాము ఏ విధానాలు అవలంబించాలో అనే విషయం గురించి తాము ఇంకా స్పష్టం కావలదని అయిన అన్నారు

అయితే భారత్ ఉపఖండంలోని దేశాల మధ్య సహకారాన్ని ప్రోత్సహించడానికి అమెరికా అన్ని విధాల కృషి చేస్తుందని ఆయనచెప్పారు. ఉపఖండంలో సుస్థిర శాంతి సాధనకు తాము ప్రధానంగా కృషి చేస్తామని ఆయన అన్నారు.

అటార్నీ జనరల్ కాకముందు, అమెరికన్ సెనేటర్‌గా పెక్కుసార్లు భారత్ సందర్శించిన శ్రీ సాక్స్‌బె, భారత్ మంచి, భారతదేశ ప్రజల నుంచి అమెరికన్ ప్రజలు చాలా ఉన్నదున్న అభిప్రాయం కలిగివున్నారు. భారత్‌కు 27 సంవత్సరాల క్రితం మాత్రమే స్వాతంత్ర్యం వచ్చినప్పటికి, ఆ దేశం నుంచి అమెరికా చాలా నేర్చుకోవచ్చునని ఆయన అన్నారు. 'భారత్ ప్రజలను వారేమి చెయ్యాలో బోధించాలన్న ఉద్దేశంలో నేను అమెరికా వెళ్లడంలేదు." అని ఆయన అన్నారు

ఈసారి ఎం.బి.బి.ఎస్. తొలి ఏడు కోర్సు తగ్గింపు యోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15 : 1974—75 సంవత్సరానికి సంబంధించి ఎం. బి. బి. ఎస్. తొలి సంవత్సరం కోర్సును, ఆంధ్ర, ఉస్మానియా విశ్వవిద్యాలయాలలో సంప్రదించి ఆరు నెలలకు కుదించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ప్రభుత్వ ఆరోగ్య శాఖ కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. నాయుడు పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ప్రవేశ పరీక్షలకు సమయానికముందు విషయంలో కోర్సు కేసు పెండ్ జరిగిన తరువాత ఉస్మానియా ప్రభుత్వం, తొలి సంవత్సరం కోర్సును 1975 అగస్టు నాటికల్లా పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు. ప్రవేశ పరీక్షలు మార్చి 10వ తేదీ నాటికి ప్రారంభమవుతాయని, మార్చి 17 నాటికి అర్హత సాధించిన విద్యార్థులను ఆయన తెలిపారు. తరగతులు నిరంతరాయంగా సాగేలాగాను, కోర్సు పూర్తయ్యే తరుణ సెలవులు వద్దు అవసరం లేదని ఆయన సూచించారు.

ప్రవేశ పరీక్షలు పూర్తయినవెంటనే అర్హత విద్యే ఇంటర్ మీడియట్ కోర్సులో పనిచేస్తున్న సీనియర్—యూనివర్సిటీని అంధ్ర, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాలు గుర్తించాయో లేదో తమకు తెలియదని ఆయన తెలిపారు.

ఇదివరలో ప్రవేశ పరీక్షకు అనుమతి పొందిన అభ్యర్థులు తిరిగి దరఖాస్తు చెల్లించి సమర్పించి, పాత టిక్కెట్లను తిరిగి పొందాలంటే వారికి ఆయన సూచించారు. ప్రవేశ పరీక్షలు పూర్తయ్యే అర్హత ఉండాలంటే 1974 డిసెంబరు 31 నాటికి ముందే అభ్యర్థికి 16 సంవత్సరాలు నిండి ఉండాలని ఆయన చెప్పారు.

ఇటీవల జరిగిన ఎం. బి. బి. ఎస్ పరీక్ష చెల్లదని, రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన మేరకు పరిస్థితులు చక్కబడేదాకా తీసుకున్న రాష్ట్ర స్థాయిలో కోర్సు రద్దు చేసిన విషయం పరీక్షలకు రాసిన విద్యార్థులకు తెలిసి వుండదు. ప్రవేశ పరీక్షలు పూర్తయి కనీసం 16 సంవత్సరాలు పరిపూర్తి అయితే, విశ్వవిద్యాలయాల నిబంధనలు నిర్దేశిస్తుండగా, భారత వైద్య మండలి నిర్ణయాన్ని 17 సంవత్సరాలు పరిపూర్తి అయితేగాని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. వైద్యరంగ ఆ నిర్ణయాన్ని తొలగించేసింది.

వైద్య విద్యకు సంబంధించి ఆయా విశ్వవిద్యాలయాల నిబంధనలు ప్రభుత్వానికి తెలియజేయాలని విద్యార్థులు అంటున్నారు. "అసలు ఆ నిబంధనలు ఉల్లంఘించేస్తారా ?" అని ఆయన వ్యాఖ్యానించారు.

వైద్య విద్యకు సంబంధించి ఆయా విశ్వవిద్యాలయాల నిబంధనలు ప్రభుత్వానికి తెలియజేయాలని విద్యార్థులు అంటున్నారు. "అసలు ఆ నిబంధనలు ఉల్లంఘించేస్తారా ?" అని ఆయన వ్యాఖ్యానించారు.

భారత్ నుంచి టాంజనియాకు ఉత్తేజం : కవావా వివరణ

న్యూఢిల్లీ, జనవరి 15 : స్వాతంత్ర్యానికి పూర్వం, ఆ తర్వాత భారత్ నుంచి తమదేశం ఎంతో ఉత్తేజాన్ని పొందిందని టాంజనియా, ప్రధాని, రెండవ డిప్యూటీ ప్రధాని అయిన శ్రీ కిడీకవావా నేడిక్కడ చెప్పారు.

విమానాశ్రయంలో దిగగానే మీడియాతో మాటాడుతూ, టాంజనియాకు భారత్ ఎంతగానో సహకరిస్తున్నదని, వర్తమానదేశాలు పరస్పరం సహకరించుకోవటం ఉభయులా ప్రయోజనకరమని తాము విశ్వసిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జెత్తి, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, ఎదేశీ వ్యవహారాలమంత్రి శ్రీ చవాన్, విద్యాశాఖామంత్రి ప్రొఫెసర్ నూరుల్‌హుదా ఆయనకు స్వాగతమిచ్చారు.

త్రివిధ బలాల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆయన పామియాగా క్రిందకి వచ్చినప్పుడు, టాంజనియా, యితరఆఫ్రికా దేశాలకు చెందిన సుమారు వందమంది రెక్కీ ఇయిన్లు, విద్యార్థులు కాగితం జెండాలు వూపుతూ స్వాహిలి భాషలో స్వాగత గానం చేశారు

శ్రీమతి గాంధి వారి పాటకు అనుగుణంగా చప్పట్లు చరవటం కనిపించింది.

ఎయిర్పోర్టు నుంచి రాష్ట్రపతి భవన్‌కు గం 14 లోపోటర్ల దారి పొడవునా భారత్—టాంజనియా మైత్రిని ప్రకటించే స్వాగతతోరణాలు అలంకరించబడ్డాయి.

శ్రీ కవావా, ఆయన బృందం నిన్న రాత్రి తెల్లవార్లు బొంబాయిలో వుండి, భారత నౌకామాన దళానికి చెందిన ప్రత్యేక విమానంలో ఢిల్లీ వచ్చారు.

బొంబాయిలోను, ఢిల్లీలోను తమను ఎంతో ఘనంగా ఆహ్వానించినందుకు ఆయన ప్రగాఢ కృతజ్ఞత వ్యక్తం చేశారు. తాము భారత్‌లో ఎంతో నేర్చుకొనగలమని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు.

—:o:—

ఆకస్మిక ఎన్నికలకు అవకాశం కనపడదు : ప్రధాని సూచన

మద్రాసు, జనవరి 15 : స్వార్థిక ఎన్నికలు మామూలుగా ఆరుగవలసిన సమయానికంటె ముందుగా జరుపబడే అవకాశం లేక పోవచ్చునని, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ విలేకరులతో అన్నారు.

పలు వేదికల నుంచి ఇతరులు, ఆకస్మిక ఎన్నికలు జరగగల అవకాశం ఉన్నట్లుగా మాట్లాడుతున్నారని, కాని ప్రధానమంత్రి మాత్రం ఏమీ దాన్ని గురించి ప్రకటన చేయటం లేదనీ విలేకరులు ప్రస్తావించినప్పుడు, "అది అనుమానం" అని ప్రధాని జవాబిచ్చారు.

ఉత్తమ ఆటగాడుగా విశ్వనాథ్

నాల్గవ టెస్టులో ఉత్తమ ఆటగాని బహుమతి భారతీయ బ్యాట్స్‌మన్ గుండప్ప విశ్వనాథ్‌కు లభించింది. కలకత్తా టెస్టులోకూడా

వైద్య కళాశాలలకు శవాల కొరత !

కాన్పూర్, జనవరి 15: వైద్య విద్యార్థులకు బోధన కొరకు ఉపయోగించడానికి మృత దేహాలు రాష్ట్రవ్యాప్తంగా అస్సలు ప్రారంభించారు ఉపయోగించి, మామూలు పూర్వం నిర్మాణ గురించి బోధన జరిగే నిబంధనలకాలు కొరుకూడా ఈ కళాశాల విద్యార్థులు బుల్లేలు సమ్మె చేశారు.

భారత్‌కు ఆహార ధాన్యాల సరఫరా సమస్య : కిసింజర్‌తో సుబ్రహ్మణ్యం చర్చలు

వాషింగ్టన్, జనవరి 15 : భారత ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ అమెరికా విదేశాంగ మంత్రి డాక్టరు హెన్రీ కిసింజర్‌ను కలుసుకుని భారతదేశానికి ఆహార ధాన్యాల సరఫరా సమస్యలు చర్చించారు.

అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్ నేడ్ అధ్యక్షులతో ఢిల్లీ వెళ్లారని ఆలోచిస్తున్నట్లు కిసింజర్ సమావేశంలో చెప్పారు.

భారత్, అమెరికా సంయుక్త సంప్రదింపుల కార్యక్రమాలు నిర్మాణాత్మకంగా పరిణమించే సమస్యపై కూడా చర్చించారు. ఈ సంప్రదింపులు మార్చి 14వ తేదీన వాషింగ్టన్‌లో ప్రధాన సమావేశం జరుపుతారని.

భారత్‌కు అయుధాలను సమకూర్చే విషయం జరపాలని ఇరువురు మధ్య చర్చించారు. కిసింజర్‌తో ఇతర అధికారుల మధ్య ఇదివరకే సంప్రదింపులు ప్రారంభమైనవి.

ఈ సమావేశంలో వాషింగ్టన్‌లోని భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్, ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి శ్రీ ఎన్. జి. కులకర్ణి కూడా పాల్గొన్నారు.

భారత క్రికెట్ జట్టుకు రాష్ట్రపతి అభినందన

న్యూఢిల్లీ, జనవరి 15 : భారత్, న్యూజిలాండ్‌ల మధ్య జరిగిన మొదటి టెస్టు మ్యాచ్ నాలుగవ రోజున డ్రా అయినందుకు భారత క్రికెట్ జట్టుకు రాష్ట్రపతి శ్రీ ఫఖ్రుద్దీన్ అలీ అహ్మద్ అభినందించారు.

సమ్మె ప్రారంభానికి రేవు కార్మికులు సిద్ధం

న్యూఢిల్లీ, జనవరి 15 : కేంద్ర ప్రభుత్వంతో నేటి మధ్యాహ్నం జరగవలసి వున్న సంప్రదింపులు రేవు కార్మికుల సమస్యల ప్రతినిధి సంఘం అధ్యక్షులు పట్టించుకోకపోవటంతో, సంప్రదింపులు విఫలమయితే అనుసరించవలసిన ప్రకటన నేటి అర్థరాత్రి నుంచి సమ్మె ప్రారంభించడానికి సన్నాహాలు కొనసాగుతున్నాయి.

కేంద్ర రవాణా, నౌకా శాఖామంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠితో సంభాషించే నుంచి సమస్యా అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. కులకర్ణి నేటి దినయం పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ, సంప్రదింపుల ద్వారా ప్రభుత్వంలో గౌరవప్రదమయిన పరిష్కారం కుదుర్చుకొనడానికి తాము చేయగలిగినంతా చేస్తామని తెలుపు పరాన్నారు.

అయితే నేడే అర్థరాత్రి నుంచి సమ్మెకు సిద్ధమయిన కార్మికులు సమ్మెకు దిగి పోతే రేవు కార్మికులు ఎగుమతి దిగుమతి సరుకులు నిర్వహించడానికి ప్రయత్నిస్తారని ఆయన అన్నారు. కొన్ని రేవులలో, నేడే అర్థరాత్రి, పనిచేస్తున్నవారు ఆగిపోయి సమ్మెకు ప్రారంభం కావచ్చని ఆయన అన్నారు.

బొంబాయి రేవులో ముందు జాగ్రత్త చర్యలు

బొంబాయి, జనవరి 15: [illegible] 12 వ [illegible]

నవంబరు 11 న అంగోలాకు స్వాతంత్ర్యం

లిస్బన్, పోర్చుగల్, జనవరి 15: అంగోలా [illegible] నవంబరు 11 న [illegible] స్వాతంత్ర్యం పొందుతుంది. పోర్చుగల్ అధ్యక్షుడు శ్రీ గోమెస్ నేడు విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

ద్రవ్యనిధి సహాయం పెంపు: వర్ధమాన దేశాల విజ్ఞప్తి

వాషింగ్టన్, జనవరి 15: [illegible]

భారత్ క్రికెట్ జట్టు ఆస్ట్రేలియా పర్యటన

[illegible]

శ్రీ వెంకటేశ్వర
యూనివర్సిటీ, తిరుపతి
నోటిఫికేషన్

సెర్టిఫికేట్, ప్రిమోనివర్సిటీ, పోలీ టెక్నిక్ డిప్లమాస్, మ్యూజిక్ డిప్లమాలు, మరియు డిగ్రీలు, I బి. బి. ఎస్., II వ బిఎస్, బి. ఎస్, మూడు యేండ్ల బి. ఏ, బి. ఎస్సి. మరియు బి. కామ్(రి—అర్హనైజ్డ్ మరియు రిసైజ్డ్ కోర్సులు)మరియు బి.ఇ డిగ్రీ 1975 ఏప్రిల్, మే నెల పరీక్షలకు సంబంధించి యూనివర్సిటీ ఆఫీసునందు రిజిస్ట్రేషన్ మేరకొనుటకు దరఖాస్తులు అందుకొనబడు ఆఖరు తేది "1975 ఫిబ్రవరి 17, సోమవారం" అని గుర్తించుకొనుటకు దగా, యీ ప్రకటన ద్వారా ఎరుపర్చబడ్డదైనది.

(సైఅర్థరు)

రిజిస్ట్రార్ ఇన్‌ఛార్జి,
యూనివర్సిటీఆఫీసు, తిరుపతి,తేది12.9.74

తిరుమల తిరుపతి
దేవస్థానములు, తిరుపతి
వేలము నోటీసు

శ్రీ తి. వి. దేవస్థానములనుండి రాబడిన నెయ్యి, తగి, నూనె, ఇత్తడి, నిరుపయోగములు పూలు కలుములు, రేడియోలు, సర్క్రములు వగైరా 24.1.75వ తారీఖున ఉదయం 10.30 గంటలకు తిరుపతి దేవస్థానం హుజూర్ ఆఫీసు ఆవరణలో బహిరంగంగా లాట్లుగారీగా వేలము చేయబడును. వేలం వేసాలు చేయుటకు ఇచ్ఛవారు వేలం ప్రారంభంలో రూ. 1000 (వెయ్యి రూపాయలు మాత్రం) ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును. సరుకు ధరావత్తు వెనుకకు రు. తి. దే. ప్రెజరీలో 23.1.75 మధ్యాహ్నం 5 గంటల కోర్పున చెల్లించవలయును. అవసరాల కలిగిన 25.1.75తేదీన కూడా వేలము జరుపబడును.

వేలము ఆఖరు సరాలదారుని డిపాజిట్లు తక్కు యితరుల డిపాజిట్లు వేలము ఆఖరుసరాలదారుని చేరుబడును. ఆఖరు సరాలదారుని మొత్తము అంగీకరించుటకు వేలము రద్దు చేసి మరల వేలము చేయుటకుగాని, వేలము సమయములోగాని దేనిని చేయుటకు చేయుటకుగాని సరుకు వేలములో పాల్గొను పాటదారుని యొక్క పాటను కారణము తెలుపకయే నిరాకరించుటకుగాని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారికి వారి అనుమతిపొందిన ఆఫీసరు వారికిగాని సర్వ హక్కులు గలవు. వేలము మంజూరు ఉత్తర్వు చేయబడిన వెంటనే వేలము పాట మొత్తములో సగము డబ్బు కట్టి, మిగిలిన సగము వేలము తేదీ నుండి ఏడు రోజులలోగా చెల్లించి, లాట్లు పుచ్చుకొనవలెను. అట్లు చెప్పిన ఏడు రోజులలోపల పేమెంటు తప్పినయెడల, ఆఖరునవాలుదారుని డిపాజిట్లు దేవస్థానమునకు జమకట్టుటయేగాక, మరల సరుకు పాటకు వేలము చేయబడును. సరుకు డిపాజిట్లు డబ్బు వాపసు యివ్వబడదు. అట్లు మరు వేలము చేయుటలో దేవస్థానమునకు నష్టము వచ్చిన ఎడల, సరుకు నష్టమును ఆఖరు సరాలదారుని నుండి వసూలు చేయబడును. సరుకు వేలము జరిగిన ఇతర వివరములు తెలుసుకొనదలచిన వారు, దేవస్థానము ట్రెజరీ వారి ఆఫీసు పని చేయు కాలంలో తెలుసుకొనవచ్చును.

(సం.) కె. శేషారావు,
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుఇన్‌ఛార్జి.

అణుశక్తి శాఖ
మద్రాసు-600006

టెండరునోటీసు నెంCED/CNE/105 నుండి 111/74—75 తేది 31.12.74

కన్‌స్ట్రక్షన్ ఇంజినీర్, సివిల్ ఇంజినీరింగ్ డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, 6వ అంతస్తు, శాస్త్రిభవన్, 35 హడ్డోర్‌రోడ్, మద్రాసు—600006 వారు సీలువేసిన టెండర్లను 6—2—75 సా. 2.30 గంటల వరకు కోరుతున్నారు. టెండరరు పనిలో అన్ని భాగములకుగాని లేక ఏ ఒక భాగములకుగాని టెండరు పెట్టవచ్చును.

1. పిఎస్ ఏఆర్ ఒ ఏ నందు 276 ఘ. మీ. కెపాసిటి గల అండర్ గ్రౌండ్ వాటర్ టాంకు నిర్మాణము. అంచనా విలువ రు. 48,000. ధరావతు రు. 1200.
2. పిఎస్ బిఎల్ ఒ ఏ నందు 236 ఘ. మీ. కెపాసిటిగల అండర్ గ్రౌండ్ వాటరుటాంకు నిర్మాణము. అంచనా విలువ రు. 43000. ధరావతు రు. 1075.
3. పిఎస్ ఏఆర్ ఒ ఏ నందు 518 ఘ. మీ. కెపాసిటిలో అండర్ గ్రౌండ్ వాటర్‌టాంక్ నిర్మాణము. అంచనావిలువ రు.80,000 ధరావతు రు. 2,000.
4. పిఎసిఆర్ ఒ ఏ నందు లగ్జిని నుండి రక్షణకు గాను పంపుహౌస్ నెం 1 నిర్మాణము. అంచనా విలువ రు.7600, ధరావతు రు.190.
5. పిఎసిఆర్ ఒ ఏ నందు లగ్జినుండి రక్షణకు పంపుహౌస్ నెం. 2 నిర్మాణము. అంచనా విలువ రు. 7600, ధరావతు రు. 190.
6. పిఎసిఆర్ ఒ ఏ నందు లగ్జి నుండి రక్షణకు పంపుహౌస్ నెం. 4 నిర్మాణము. అంచనా విలువ రు.11000. ధరావతు రు.275.
7. పిఎసిఆర్ ఒ ఏ నందు గ్రౌండ్ స్టేషన్ భాగంగా స్టోరు రిజర్వాయరు. అంచనా విలువ రు.33000.ధరావతు రు.825.

పనులు, టెండరు డాకుమెంట్లను వారాలు నుండి మరియు ఇంజినీర్, సివిల్ ఇంజినీరింగ్ డివిజన్—1 సివిల్ ఇంజినీరింగ్ డివిజన్, డిపార్టుమెంటు ఆఫ్ స్పేస్, ప్రభుత్వరోడ్, జెన్నారు (ఆం. ప్ర.) నందు తేది 15.1.75 నుండి 5.2.75 వరకు ప. 10 గంటల నుండి సా. 4 గం. ల మధ్య చూడవచ్చును. 1, 2, 3, 6 మరియు 7 నెంబరు రు. 5 + సేల్సుటాక్సును, 4, 5 నెంబరులు రు. 2 + సేల్సుటాక్స్ చెల్లించి కొనవచ్చును. davp 643(11)/74

రాష్ట్రంలో అర్చకులకు శిక్షణ కేంద్రం

విశాఖపట్నం, జనవరి 15 : ఆంధ్రదేశ్‌లో ఆలయాలలో పూజాదికములను మెరుగు పరచడానికిగాను అర్చకుల శిక్షణ సౌకర్యాను కాబోయే ప్రాంతాధికారి దేవస్థానం వారి సహకారంతో తిరుపతిలోను లేదా హైదరాబాద్‌లో నెలకొల్పడం జరుగుతుందని రాష్ట్ర ధర్మాదాయ కమిషనర్ శ్రీ పురుషోత్తమం నాయుడు ఇక్కడ వెల్లడించారు.

ఇప్పటి ఆలయాల జీర్ణోద్ధరణ కార్యక్రమానికి తాను ప్రాధాన్యత ఇస్తగలనని,ఆలయ భూములపై వచ్చే రాబడిని పెంచడం ద్వారా ఆలయాల నిధులను మెరుగు పరచడానికి ప్రయత్నించగలనని కూడా వివరించారు.

ప్రభుత్వోద్యోగులు, ముఖ్యంగా ఆసుపత్రుల డాక్టర్లు—నర్సులు, రోగులు ధార్మిక చింతనలో ఇంకా చిత్తశుద్ధితో సేవ చేయడానికిగాను మనసంబంధమైన శిక్షణ కొంత పొందడం అవసరమని కూడా సూచించారు.

క్రేసు దూలం కూలి ఇద్దరి మృతి

విశాఖపట్నం, జనవరి 15: సోమవారం ఒక క్రేసు సంబంధించిన 9 టన్నుల దూలం ఆకస్మాత్తుగా అది పడిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించారు. మరి నుగ్గురు గాయపడ్డారు. గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. వారికి ప్రమాదం లేదని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటి బోర్డు
స్పెసిఫికేషన్ నెం. APT 1/75&APT 2/75

ఈ క్రింద తెలియపరచిన అయిటములు సరఫరా చేయుట కొరకు సీలువేసిన టెండర్లను వాని కెదురుగా తెలిపిన తేదీలలో సా. 3 గంటల వరకు స్వీకరించబడును.

స. నెం.	సామగ్రి పేరు	స్పెసిఫికేషన్ నంబరు	స్పెసిఫికేషన్ ఖరీదు	టెండర్లు స్వీకరించు ఆఖరుతేది	టెండర్లు తెరువబడు తేది
1	2	3	4	5	6
1.	220 కెవి ఇన్సులేటర్ (స్ట్రింగ్స్) మరియు హార్డ్ వేర్	ఏపిటి 1/75	రు. 32/-	19.3.75	19.3.75 సా.3.30గం.లు
2.	7/3.66 మి. మీ. హెచ్. టి. గాల్వనైజుడు స్టీల్ వైరు.	ఏపిటి 2/75	రు. 32/-	20.3.75	20.3.75 సా.3—30గం.

స్పెసిఫికేషన్ ఖరీదును పే ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు, విద్యుత్ సౌధ, హైదరాబాద్—49 వారి పేర్న హైదరాబాద్‌లోని ఏదేని షెడ్యూలు బ్యాంకుకాని క్రాస్ చేసిన డిమాండు డ్రాఫ్టు రూపంలో చెల్లించవలెను. ఇతర విధములయిన చెల్లింపులు అంగీకరించరు. స్పెసిఫికేషను కాపీలను దరఖాస్తు పెట్టుకొని, క్రాస్ చేసిన డిమాండు డ్రాఫ్టులో పాటు డాబులు చేసి ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసులో నెం. 324వ గది నుండి పొందవచ్చును. స్పెసిఫికేషన్ కాపీలను కొనకుండా టెండరర్లు దాఖలు చేసిన టెండర్లు పరిశీలించబడవు

ఏ వెంకటేశ్వరరావు,
సూపరింటెండింగ్ ఇంజినీర్
టెక్నికల్ ఎలెక్ట్రికల్ (ప్రాజెక్టు)

Grams : 'SETEC'
Phone : 32817

ఆంధ్రా యూనివర్సిటి
నోటిఫికేషన్

ఈ దిగువ పేర్కొన్న పరీక్షలు వానికెదురుగా తెలిపిన తేదీలలో ప్రారంభము కాగలవు. ఈ పరీక్షలకు హాజరగుటకై దరఖాస్తు చేసిన అభ్యర్థులు తాము ఎన్నుకొన్న కేంద్రములకు,ఆయా పరీక్షప్రారంభమునకు బదులోఅలుముందుగావెళ్లి, సదరు కేంద్రముల చీఫ్‌సూపరింటెండెంట్లకు తగినగుర్తింపుపత్రములు చూపించి, తమ హాల్‌టిక్కెట్లను, టైమ్‌టేబులుకాపీలనువ్యయంగా తీసుకోవలెను. టైమ్‌టేబులు కాపీలనుపంపమని రిజిస్ట్రార్‌వారిఆఫీసుకువచ్చే అభ్యర్థనలను పరిశీలించరు.కాని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నివాసస్థాన అభ్యర్థులు మాత్రం పరీక్షల ప్రారంభమునకు 15 రోజులు ముందునా స్వంతచిరునామా వారు, స్టాంపులు అంటించిన కవరును పంపి యూనివర్సిటీ ఆఫీసు నుండి టైమ్‌టేబుల్ కాపీలను పొందవచ్చును.

స.నెం.	పరీక్ష	ప్రారంభమగు తేది
1.	మెట్రిక్యులేషన్ (ఎస్ఆర్&ఒర్)	31—3—1975
2.	ప్రీ—యూనివర్సిటి (ఎస్ ఎస్&ఒర్)	
3.	బి. ఏ., బి. ఎస్‌సి, బి.కామ్ (న్యూస్కీము) మూడవ సంవత్సరాంతమున....	7—4—1975 ఉ. 8 గం.కు
4.	బి. ఏ., బి. ఎస్‌సి, బి. కామ్ (న్యూస్కీము) 2వ సంవత్సరాంతమున	17—4—1975 మ. 2 గం.కు
5.	బి. ఏ., బి. ఎస్‌సి., బి. కామ్ (న్యూస్కీము) మొదటి సంవత్సరాంతమున...,13—5—1975	మ. 2 గం.కు
6.	బి. ఏ., బి. ఎస్‌సి., బి. కామ్ (మోడిఫైడ్ రెగ్యులేషన్స్) మూడవ సంవత్సరాంతమున.	.... 7—4—1975 ఉ. 8 గం.కు
7.	బి. ఏ., బి. ఎస్‌సి., బి. కామ్ (మోడిఫైడ్ రెగులేషన్స్) 2వ సంవత్సరాంతమున	....17—4—1975 మ. 2 గం.కు
8.	హానర్స్ ఇన్ మ్యూజిక్‌సహా.	.... 7—4—1975 మ. 2 గం.కు

యూనివర్సిటీ ఆఫీసు,
వాల్తేరు, తేది 30—12—1974.

సి హెచ్. శ్రీరామమూర్తి,
కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్.

APSEB
ANDHRA PRADESH STATE ELECTRICITY BOARD

షార్టు టెండరు నోటీసు నెం. CEGT/26/75

కాలుసుంగం పిర్మిల్ పవర్ స్టేషన్ యొక్క వాటర్ ట్రీట్‌మెంటు ప్లాంటుకు "సల్ఫూరిక్ ఆసిడ్ కమర్షియల్" సరఫరా చేయు నిమిత్తము రెండు కాపీల టెండర్లు సీలువేసి కవర్లలో 6—2—1975 సా. 3—30 గంటల వరకు కోరబడుతున్నవి. టెండర్లు, 7—2—1975 సా. 3—30 గంటలకు హాజరయిన టెండర్ల సమక్షంలో తెరువబడును.

షెడ్యూలు ఆఫ్ మెటీరియల్

స.నెం.	సామగ్రి వివరములు	కావలసిన పరిమాణం మెట్రిక్ టన్నులలో
1.	సల్ఫూరిక్ ఆసిడ్ కమర్షియల్ 98—99% నాణ్యత. ఐ. ఎస్. 266కు అనుగుణంగా వుండవలయును.	300 మె. ట.

1. ప్రత్యేక షరతులు కలవారు లేదా స్పెసిఫికేషనులు జారీ చేయబడవు. టెండరర్లు తమ వ్యాపార రుజువు పత్రములతో కోట్ చేయవచ్చును.
2. ధరావతు:— సామగ్రి మొత్తము విలువలో 1½% మొత్తమును డిమాండు డ్రాఫ్టు రూపంలో సీ ఆఫీసరు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డువారి పేర్న హైదరాబాద్‌లోని యేదేని షెడ్యూలు బ్యాంకుకై చెల్లించవలెను.
3. (ఎ) టెండర్ల చెల్లింపు షరతులు : చెల్లించవలసిన ధరలో 90 % కు సరుకు అందిన 30 రోజులలోగాను మిగతా 10 % ను పెట్టు నిర్మాణము అమోదించిన తరువాత లేక 90 రోజులలోగా చెల్లించబడును. లేదా
(బి) సరుకు కాంట్రాక్టు విలువలో 10 % ను 6 నెల కాలమునకు బ్యాంకు గ్యారంటీ లేదా షరతుమీద మరియు 2% యేటి వడ్డీ షరతు మీద చెల్లించవలెను. మిగతా 100 % కు బిల్లు దాఖలు చేసి పొందవచ్చును.
4. సరుకు నిర్మాణము నుండి రెండవ కాలపు డబ్బు. రెండో స్టాకు చేయుడు రెండవది షెడ్యూలులో కోటేషనులోనూ దాఖలు చేయవలెను. నిజమయిన పంపిన టెండరరుకు మాత్రమే/ 15 రోజులు/ నెలకు కావలసిన పరిమాణం తెల్పుతూ రిప్లయింగ్ సర్టిఫికేట్ పంపవలెను. సర్టిఫికేట్ లేని టెండర్లు తిరస్కరించబడును.
5. కాలపు మరియు "సల్ఫూరిక్ ఆసిడ్ నిల్వ మొత్తము కుడిమీదుగా డ్రాఫ్టు జతపరచబడి యీ ప్రచురణ తేదీలగాలము పరిశీలించి లోపలంగా వాడిగువుల్ల ముగు లిఖిత పూర్వకముగా తెలియచేయగలరు.అట్టుతెలుపనియెడలయెడల పరిశీలనలు లేనట్లు భావించబడును.

సూపరింటెండింగ్ ఇంజినీర్,
గ్రిడ్ (అపరేషన్)
విద్యుత్ సౌధ, 4వ అంతస్తు,
హైదరాబాదు—500049. (ఆం. ప్ర.)

ఫోన్ : 34580

Roc No. 6209/74 E1 dt. 9—1—75

తెనాలి మునిసిపాలిటి
టెండరు నోటీసు

ఈ దిగువ పురోగతిలోనున్న పనులు చేయుటకు సీల్డు టెండర్లు 31—1—75వ తేదీ సాయంత్రము 4—00 గంటల వరకు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు సాయంత్రము4—15 గంటలకుతెరువబడును. టెండరు షెడ్యూలుఖరీదు ది.30—1—75 తేది 3—00 గంటల లోపునను, టెండరు డిపాజిటు ది. ది. 31—1—75వ తేది 3.00 గంటల లోపున చెల్లించవలెను. టెండర్లు ఆమోదించు అధికారికి ఏ టెండరునైనను, అన్ని టెండర్లనైనను కారణము చూపకయే త్రోసిపుచ్చు అధికారము గలదు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్	షెడ్యూల్ ఖరీదు	పనిపూర్తి చేయుకాలము
		రు.	రు.	రు.	
1.	జోళ్ధారక రోడ్డులో అనగా ట్రావెలర్సు బంగళా నుండి బోసు రోడ్డు వరకు తారు రోడ్డు వేయుట.	14700	370	10	2నెలలు
2.	సత్యనారాయణ పార్కు రోడ్డులో మునుస్వామి నాయుడు రోడ్డు నుండి ట్రావెలర్సు బంగళా వరకు తారు రోడ్డు వేయుట.	14650	370	10	2నెలలు
3.	కూరగాయల రోడ్డుకు పోపు మెయిన్ రోడ్డుకు తారు వేయుట.	11400	285	10	2నెలలు
4.	మారిసుపేటలో శ్రీ ఎన్. వెంకటరామానాయుడు మునిసిపల్ హైస్కూలు లోని ఫర్నిచరు రిపేరు చేయుట.	650	20	3	1నెల
5.	బతానగర్ ఎన్. ఎస్. ఎస్. మునిసిపల్ హైస్కూలుకు ఫర్నిచరు సరఫరా చేయుట.	4600	115	5	2నెలలు
6.	పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటు వారి కొరకు 10 సైటు సాయిలు బండ్లు 2 సెన్ పూలు బండ్లు సప్లయి చేయుట.	—	450	10	2నెలలు
7.	1వ వార్డు, గిరి రోడ్డుకు పడమర వైపు ఇటుకలతో మురుగు కాలువలు నిర్మించుట.	13500	340	10	2నెలలు

మునిసిపల్ ఆఫీసు
తెనాలి ది. 9—1—1975.

(సం.) ఎన్. బాలకృష్ణరావు,
కమిషనర్ మరియు స్పెషల్ ఆఫీసరు.

కర్ణాటక రాష్ట్ర అటవీ శాఖ - హున్సూరు డివిజన్, హున్సూర్
No. SAS-1-7-TBR/74—75. dt. 23—12—1974

సంగ్రహ అమ్మకపు ప్రకటన

ప్రజల యొక్క సమాచారమునకై యీ ప్రకటన ద్వారా తెలియ పరచునది యేమనగా యీ దిగువ తెలుపబడిన కలప, గడలు, కోయబడిన సామగ్రి మరియు కలప ముక్కలు యీ డివిజనులోని యీ క్రింది తెలుపబడిన డిపోలలో బహిరంగ వేలమునందు డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, హున్సూర్ డివిజన్ హున్సూర్ వారిచేగాని, వారి అధికారమునుపొందిన మరియొక ఆఫీసరుచేగాని ఒక్కొక్కదానికి ఎదురుగా తెలుపబడిన తేదీలలో అమ్మబడును.

షెడ్యూలు

వ.నెం.	డిపోగల ప్రాంతము	అమ్మకపు తేదీ	అమ్మకమునకు బయలుపరిచిన పరిమాణము రకములు	మొత్తము ఘనమీటర్లు
1.	గవర్నమెంటు సా మిల్లులు, మూర్కాల్.	20.1.1975	అన్నిరకములకోత స్లైజులు, రడ్డు, నిలవ ప్రోసులు	500.000ఘ.మీ 360.000ఘ.మీ
2.	సెంట్రల్ టింబర్ డిపో పెరియపట్న	21.1.1975	బి.టి. కొయ్య ముక్కలు. దిండగవంటచెరకు	10 స్టాకులు 200 స్టాకులు
			పారెస్టుఆఫీసు, కేన్ టింబర్, టేకు, మద్ది, నంది, హొన్నె.	20,000ఘ.మీ
3.	ప్రభుత్వ టింబరు డిపో, హున్సూర్	23.1.1975 నుండి 25.1.1975	బి. టి. ఆర్. డి.	800.000ఘ.మీ
			టేకు ఆర్.డి.	800.000ఘ.మీ
			నంది. ఆర్. డి.	300.000ఘ.మీ
			హొన్నె ఆర్. డి.	50.000ఘ.మీ
4.	ప్రభుత్వ టింబర్ డిపో, కర్బట్ట	27.1.1975 నుండి 29.1.1975	బి. టి. ఆర్. డి.	10.000ఘ.మీ
			టేకుఆర్.డి.	1,200.000ఘ.మీ
			మద్ది ఆర్ డి.	1,000.000ఘ.మీ
			హొన్నె ఆర్ డి	200.000ఘ.మీ
			నంది ఆర్ డి.	35.000ఘ.మీ
			అడవికలపఆర్.డి.	200.000ఘ.మీ
			టేకుస్తంభములు	సంఖ్య1000
5.	సెంట్రల్ టింబర్ డిపో మద్దిగోడు(తిప్పసంద్రరేంజి)	30.1.1975	అన్నిరకములైన కలప. టేకుస్తంభములు	100.000ఘ.మీ సంఖ్య5000
			టేకు&బి.టి. కలప ముక్కలు	50 స్టాకులు
6.	సెంట్రల్ టింబర్ డిపో మూర్కాల్(కలహళ్ళరేంజి)	31.1.1975	అన్నిరకములైన కలప టేకుస్తంభములు	120.000ఘ.మీ సంఖ్య 5200
			టేకు&బి.టి. కలప ముక్కలు	150 స్టాకులు
4.	నాగర్‌హోల్ టింబర్‌డిపో (నాగర్‌హోల్ రేంజి.)	1.2.1975	టేకుస్తంభములు సంఖ్య	15,000

గమనిక :— ఒక్కొక్క స్టాకు 3M×1M×1M కలది.

1. వేలం అమ్మకము ప్రతిదినము ఉ: 9.30 గంటలకు మొదలగును.
2. వేలం అమ్మకమునందు పాల్గొనుటకుముందు రు. 500 (అయిదు వందలు) ఇ. ఎం. డి చెల్లింప వలెను.
3. పాటమొత్తమునందు నాలుగవ వంతును 3¾% అమ్మకపు పన్ను కలిపి వేలం జరిగిన డిపోనందే అమ్మకము ముగించుటకు ముందుగా చెల్లింపవలెను. అట్లు చెల్లించని పక్షమున పోటీదారుడు లాట్లకు సంబంధించిన క్లెయిములు కోల్పోవును. మరియు సదరు లాట్లను మొదటి పాటదారుని యొక్క బాధ్యత మీద తిరిగి వేలం వేయబడును. అట్లు వేలం వేయగా ప్రభుత్వమునకు వేలంమొత్తం నందు కలిగిన లేదాను వేలందారుడు భరించునట్లు నిర్ణయింపబడును.
4. ఇదివరకు జరిగిన అమ్మకమునందు డి ఫాల్టర్లను యీ అమ్మకములందు పాల్గొనుటకు అనుమతింపబడరు. డిఫాల్టర్లయొక్క మిగిలిన లాట్లను మూడవ వ్యక్తినందు తెలిపిన విధముగా డిఫాల్టర్లయొక్క బాధ్యత మీద తిరిగి అమ్మబడును.
5. ఇతర విధములైన నియమములు యథావిధిగా నుండును. మరియు వాటిని డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, హున్సూరు డివిజను, హున్సూరు వారి నుండి పనిదినములలో ఏనాడైనా పొందవచ్చును.

(సం) ఎ ఎన్ ఎల్లప్పరెడ్డి
డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు,
హున్సూర్ డివిజన్, హున్సూర్.

Grams : 'Supengermech' Phones : Office: 29, Res:55

నాగార్జునసాగర్ ప్రాజెక్టు
టెండరు నోటీసు నెం. 1/SE/DC/74-75 dt. 7-1.75

ఈ క్రింద తెలియపరచిన పనులకు సీలువేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజినీర్, నాగార్జునసాగర్ డాము సర్కిల్, నాగార్జునసాగర్ డాము, పిన్ కోడ్, మిర్యాలగూడ తాలూకా, నల్గొండజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారికి 10—2—75 సా. 4 గంటల వరకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్, కేంద్ర ప్రభుత్వము, యితర రాష్ట్రప్రభుత్వములకు చెందిన రిజిస్టర్డు (I నుండి III వ తరగతి) కంట్రాక్టర్లనుండి స్వీకరించబడి అదే రోజు సా. 4—15 గంటలకు తెరువబడును.

టెండరు షెడ్యూళ్లు మరియు ఇతర డాకుమెంట్లను తేది 16—1—75 నుండి 6—2—75 వరకు పెట్టు 13 రు. 5—21 వంతులు చెల్లించి ఆఫీసు పనివేళలలో పొందవచ్చును.

వ.నెం.	పని పేరు	ధరావతు మొత్తం	పూర్తిచేయ వలసిన కాలం	కాంట్రాక్టు విధానం
(1)	Chiselling and Laying Concrete for maintenance of Spilway slopes and Bucket portion of Nagarjuna sagar Dam including Plastering etc, during the year 1975.	రు.3010	2 నెలలు	32

(సం.) ఎన్. వెంకటేశం,
సూపరింటెండింగ్ ఇంజినీర్,
నాగార్జునసాగర్ డామ్ సర్కిల్.

తేది 8—1—75

డివిజనల్ ఫారెస్టు ఆఫీసు, మైసూరు డివిజన్ మైసూరు

ప్రకటన
No SAS/CR. 68/Sales/74—75 Dt. 31—12—75

ఈ క్రింది డిపోలో కలప వేలం ద్వారా అమ్మబడునని యావన్మంది ప్రజలకు తెలియచేయడమైనది.

డిపో పేరు మరియు అమ్మబడు స్థలం	అమ్మకం తేదీ మరియు కాలం	అమ్మకమునకు ఉద్దేశించబడిన కలపపరిమాణం. రకం	— ఘనమీటరుమీ	అమ్మకం నిర్వహించు అధికారి
1. గవర్నమెంటు సెంట్రల్ టింబరు డిపో, యెరహళ్ళి, హెచ్.డి. కోటె తాలూకా	25.1.75 ఉదయం 10.30 గం.	బీటి	50	మైసూరు సర్కిల్ కన్జర్వేటరు మైసూరు డివిజన్ మైసూరు అధికారి
		టీకు	300	
		యితర రకములు	400	
2. గవర్నమెంటుసెంట్రల్ టింబరు డిపో కె.జి. హళ్ళి డిపో: ఎ.ఎం. గుడి రేంజి అకౌంటు	24.1.75 ఉదయం 10.30గం.	బీటి	50	
		టీకు	400	
		యితర రకములు	400	

1. అమ్మకపు నిబంధనల (వకారము, నాలుగోవంతు విలువ, సేల్సు టాక్సు మొదలయినవి అమ్మకం పూర్తి అయిన తర్వాత తప్పనిసరిగా జమ కట్టవలెను. ప్రతి డిపోకు విడిగా ప్రత్యేకంగా డిపాజిట్ జమ కట్టవలెను.
2. సాధారణంగా లభించే పూర్తి వివరములగల ప్రకటనను ఈఆఫీసునుండి పని చేయు వేళలలో లేదా లయా డిపోల ఆఫీసర్లనుండి కాని పొందవచ్చును.

(సం.) ఈరప్ప,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, మైసూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)
శ్రీశైలం ప్రాజెక్టు సివిల్ సర్కిల్
టెండరు నోటీసు నెం. 22SE/74-75
టెండరు నోటీసు నెం. 20SE/74-75 కు సవరణ-కొరకు-చదువుము

శ్రీశైలం ప్రాజెక్టు 17వ బ్లాకునందు డాం మేసనరీ కట్టడముEL + 613toEL + 625

(ఎ) టెండరు తీసుకొనుతేది .... 30—1—75 — 14—2—75
(బి) టెండరు దరఖాస్తు తీసుకొనుటకు చివరి తేది18—1—75 — 3—2—75
(సి) టెండరు ఫారములు ఇచ్చుకాలము.... 20—1—75 నుండి 27—1—75 — 4—2—75 నుండి 11—2—75

షరా:—మిగత నిబంధనలలో మార్పులేదు.

1. ఈ దిగువ నుదహరించిన పనులకుగాను, సీలువేసిన టెండర్లు కె 2 ఫారములో, శ్రీశైలం ప్రాజెక్టు సివిల్ సర్కిల్, సూపరింటెండింగ్ యింజినీరువారిచే శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో, వారి కార్యాలయమందు 14—2—75 సాయంత్రం 4—0 గం. వరకు తీసుకొనబడును. ఆరోజున, సదరు టెండరులు, సాయంత్రం 4—30 గం. సూపరింటెండింగ్ ఇంజినీరు వారిచే వారి కార్యాలయమునందు తెరువబడును.

వ. నెం.	పని పేరు	బయానా ధరావత్తు	టెండరు ఫారముఖరీదు	కంట్రాక్టు కాలపరిమితి
1.	శ్రీశైలం ప్రాజెక్టు డాం మేసనరీ, 14వ బ్లాకు EL + 548నుండి 568 వరకు కట్టుట.	రు. 7950/—	రు. 52/—	2½ నెలలు
	డిటో డిటో 15వ బ్లాకు నందు EL + 559 నుండి EL579 వరకు కట్టుట.	8700/—	52/—	2½ నెలలు
	డిటో డిటో 18వ బ్లాకు నందు EL + 660వరకు కట్టుట.	14145/—	52/—	6 నెలలు

2. టెండరు ఫారముల ఖరీదు ఒక పర్యాయము చెల్లించినదిగను, ఎట్టి పరిస్థితులలోను, వాపసు చేయబడదు.
3. టెండరు ఫారములకొరకు ధరఖాస్తులు సూపరింటెండింగ్‌ఇంజినీరు, శ్రీశైలంప్రాజెక్టు, సివిల్ సర్కిల్ వారిపేర, శ్రీశైలం డాం తూర్పుపొట్టు, కర్నూలుజిల్లా, ఆంధ్రప్రదేశ్‌కు చిరునామాకు పంపుకొనవలయును. టెండరు ఫారములఖరీదు, శ్రీశైలం ప్రాజెక్టులో స్టేట్‌బ్యాంకుఆఫ్ ఇండియా బ్రాంచిమీద, "సేలంట్ ఎక్కౌంట్సు ఆఫీసర్, శ్రీశైలం ప్రాజెక్టువారి ఖాతాకు (డ్రాఫ్టు చెల్లించి సదరు డ్రాఫ్టును, దరఖాస్తుతో పంపవలయును.
4. టెండరు ఫారములకు ధరఖాస్తులు 3—2—1975వ తేదీలోగా పంపుకొనవలెను.
5. టెండరు ఫారములు అమ్మే పనిచేయు కాలములో తేది 4—2—1975 నుండి 11—2—1975 వరకు దొరుకును. కొరియరుద్వారా పోస్టులో పంపించబడును.పోస్టులో పంపగోరువారు మాయురూపాయల తపాలాబిళ్లలు, పోస్టుఖర్చు నిమిత్తం పంపవలయును.
6. పై సదరహించిన పనికొరకు 1వ తరగతి, 2వ తరగతి కంట్రాక్టరులుగా రిజిష్టరైనవారు, రిజిస్ట్రేషన్ ఆర్డరు జతపరచి, ధరఖాస్తు పెట్టుకొనవలయును.
7. టెండర్లు పెట్టుకొనువారు 15, 18 బ్లాకులకు కలసి మరియు 14, 17బ్లాకులకు కలసి టెండర్లు పెట్టుకొనవలయును. అట్లుకాక, ఒకబ్లాకుకు పెట్టినయెడల, అనిరహరింపబడవచ్చును. 14, 15 బ్లాకులు అడుగుభాగమున వున్నవి. ఒక హైలెవల్ బ్లాకు, ఒక లోలెవల్‌బ్లాకు కలసి యివ్వబడును.

షరా:—శ్రీశైలం ప్రాజెక్టు చీఫ్ ఇంజినీరువారిపేర్న రూ 50000 లు నిండిన ధరావత్తు కలిగియుండిన, సదరుబాండ్ పూర్తిచేసిన కంట్రాక్టర్లు, పై ధరావత్తు క్రింద, పైన తెల్పబడిన మూడు పనులు, మొదటి పనికి 5300 లు, రెండవ పనికి 5800 లు మూడవ పనికి 9430 లు రూపాయలు చెల్లించుటకు అనుమతి యివ్వబడెను.

శ్రీశైలం డాం తూర్పుపొట్టు
తేది 8—1—1975

(సం.) యస్. వి. లక్ష్మీపతిరావు,
సూపరింటెండింగ్ యింజినీరు
సివిల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఈ 11వ తేదీన హైదరాబాదు వచ్చినప్పుడు గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్, ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ఆమెకు బేగంపేట విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

తెలుగు చలన చిత్రాల పట్ల ఆఫ్రికా దేశాల ఆసక్తి: 12 చిత్రాల విక్రయం

న్యూఢిల్లీ, జనవరి 15 : నైజీరియా, జాంబియా ప్రభుత్వాల చలన చిత్ర విభాగాలు 12 తెలుగు చలన చిత్రాలను విక్రయించడం జరిగిందని, ఒక్కొక్క ప్రతికి 25 వేల డాలర్ల చొప్పున విదేశీ మారకం లభిస్తుందని ప్రముఖ తెలుగు నిర్మాత, దర్శకుడు శ్రీ విశ్వేశ్వరరావు నేడు ఇక్కడ సంతకా విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

ఈ రెండు దేశాల దిగుమతిదారులకు భాషను గురించి పట్టు లేదని, తెలుగు చలన చిత్రాలలోని నృత్యాలు, సంగీతం, కథా వస్తువు వారికెంతో నచ్చాయని అయన అన్నారు.

విదేశాలకు తెలుగు చలనచిత్రాలను విక్రయించడం ఇదే తొలిసారి అని ఆయన తెలిపారు.

అయిదవ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో పాల్గొన్న ఈజిప్టు సీటి మాన్వెజ్ అమీన్ తెలుగు చిత్రాలలో నటించాలని ఎంతగానో ఆసక్తి ప్రదర్శించారని శ్రీ విశ్వేశ్వరరావు వెల్లడించారు.

శ్రీ విశ్వేశ్వరరావు దర్శకత్వం వహించి నిర్మించిన "తీర్పు" చిత్రం ఈ ఉత్సవంలో ప్రదర్శించబడింది.

బ్రహ్మానందరెడ్డి పి.వి.చే "తీర్పు" సందర్శన

రాజధానిలోని ఆంధ్రులు జరుపుకున్న సంక్రాంతి వేడుకలలో భాగంగా నిన్నరాత్రి జరిగిన "తీర్పు" సినిమా చిత్ర ప్రదర్శనను వీక్షించారు మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావు హాజరయ్యారు.

సాగర్‌వి (24 పరగణాలు), జనవరి 15: మకర సంక్రాంతి సందర్భంగా నిన్నటి నుంచి సాగర్ ద్వీప పుణ్యస్నానాలు చేశారు. వీరిలో సుమారు 5 లక్షల మంది రాజస్థాన్, యు. పి. తదితర రాష్ట్రాల నుంచి వచ్చారు. స్నానాల అనంతరం కపిల ముని ఆలయంలో పూజలు కూడా జరిపారు.

బీహారులో తీవ్రవాదుల అరెస్టులు ప్రారంభం

పాట్నా, జనవరి 15 : బీహారులో తీవ్రవాదులు 27 మందిని మొన్న అరెస్టు చేశారని అధికారవర్గాలవారు తెలియజేశారు.

వీరిలో 18 మందిని పాట్నా జిల్లాలోను, ఏడుగురిని భోజ్‌పూర్‌లోను, ఇద్దరిని పూర్ణియా జిల్లాలోను అరెస్టు చేశారు.

అరెస్టు అయినవారిలో నక్సలైట్లు, ఆనంద మార్గీయులు, ప్రస్తుత ఉద్యమంలో చురుకుగా పాల్గొంటున్నవారు వున్నారు.

దవుర్జ్య జిల్లాలు ఆరుగురిని నెందుకు అరెస్టులు చేసినవిషయంలో పంచాయతీ ప్రభుత్వం మొన్న నిర్ణయం తీసుకున్నది.

బందరు తాలూకాలో గ్రామాధికారుల సమ్మె

బందరు, జనవరి 15: బందరు తాలూకాలో 486 మంది గ్రామోద్యోగులు సమ్మె చేస్తున్నారు. తమ సమ్మె వల్ల శిస్తు వసూలుకు, రెవిన్యూలకు, భూసంస్కరణల అమలుకు అడ్డుగా ఉన్నట్లు చెప్పబడుతున్నది. (స్వ.వి.)

విజయవాడకు 1800 టన్నుల అక్కుళ్ళు బియ్యం సరఫరా

(స్వకీయ విలేఖరి)

బందరు, జనవరి 15 : అక్కుళ్ళ బియ్యం కిలో రు. 1.50 పంతున విజయవాడలో పేదలకు అమ్మించేందుకు జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లాలోని మిల్లుల నుండి 1800 టన్నులు సేకరించ చేయడానికి పర్మిట్లు ఇస్తున్నట్లు తెలిసింది.

మొన్న కూడా అధికారులు మిల్లర్లను పిలిపించి పై విషయం తెలిపినట్లు, దీనివల్ల తాము నష్టపోతామని పెచ్చు ధరకు కొని తమ తెల్పించి నష్టపోతున్నామని, ఇప్పుడు లదనంగా యివ్వటమంటే మరింత నష్టపోతామని మిల్లర్లు వివరించుకున్నట్లు, త్వరలో జిల్లా మిల్లర్ల కార్యవర్గ సమావేశం, అవసరమైతే సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసుకొని తమ అభిప్రాయం తెలియచేస్తామని కూడా మిల్లర్లు తెలుపుకున్నారట.

ఏమైనా విజయవాడలో అమ్మకాలను సరిగా ఇచ్చి లీలాలన్న కలెక్టరు, డి.ఎస్. ఒ.ల మాట కాదని అమకాలు మిల్లర్లకు లేదని. అందువేత జిల్లాలోని మిల్లులు మొత్తం 1800 టన్నుల అక్కుళ్ల బియ్యం విజయవాడకు పంపేందుకు పర్మిట్లు కూడా అధికారులు జారీ చేయటం జరిగిపోతున్నదని ఒక మిల్లరు చెప్పారు.

పాక్ ప్రతిపక్ష నాయకుని అరెస్టు

లాహోర్, జనవరి 15 : పాకిస్తాన్ ప్రతిపక్ష నాయకుడు ఎయిర్‌మార్షల్ అస్గర్ ఖాన్ ఇక్కడ బహిరంగ సభలో ప్రసంగించబోగా, పోలీసులు ఆయనను బలవంతంగా అరెస్టు చేశారు. ఆయనను నేరిక పద్దకు వెళ్లకుండా పోలీసులు అడ్డుగా నిలబడ్డారు. వారితో శ్రీ అస్గర్‌ఖాన్ అనుచరులకు కొంత సేపు పిడుగుద్దులు జరిగిన తర్వాత, ఆయనను పోలీసులు ఎత్తుకుని పోలీసువాన్‌లోనికి ఎక్కించారు. మాజీ న్యాయశాఖామంత్రి మహమూద్ అలికసూరిని, మరో ఇద్దరినికూడా బలవంతంగా వాన్‌లోనికి ఎక్కించారు.

• అక్కడ చేరిన వారిని చెదరగొట్టడానికి బాష్పవాయువును ప్రయోగించారు.

శ్రీ అస్గర్‌ఖాన్ ప్రభృతులను లాహోర్‌కు 15 కిలోమీటర్ల దూరంలోని విశ్రాంతి గృహానికి తీసుకువెళ్లి, అక్కడ విడుదల చేస్తారని చెప్పారు. వారిని అరెస్టు చేయలేదని నిషేధపు ఉత్తర్వును ధిక్కరించినందుకు వారిని తాత్కాలికంగా నిర్బంధంలోనికి తీసుకున్నారని చెప్పారు.

ఇండో–చైనాలో రాజకీయ పరిష్కారానికి సైగాన్ అవరోధం: కొసిగిన్ ఆరోపణ

మాస్కో, జనవరి 15 : ఇండో చైనాలో రాజకీయ పరిష్కారావకాశాలను దక్షిణ వియత్నాం ప్రభుత్వం దెబ్బతీస్తోందని సోవియట్ ప్రధాని శ్రీ అలెక్సీకోసిగిన్ ఆరోపించారు.

రష్యా పర్యటనకు వచ్చిన ఆస్ట్రేలియన్ ప్రధాని శ్రీ విట్లామ్ గౌరవార్థం జరిగిన విందులో శ్రీ కోసిగిన్ మాట్లాడుతూ ప్రతిపాదిస్తూ, 1973లో పారిస్‌లో కుదిరిన శాంతి ఒప్పందాన్ని పూర్తిగా అమలు జరుపవలసిందిగా వియత్నాం యుద్ధంలో పాల్గొంటున్న అన్ని కక్షల వారికీ విజ్ఞప్తి చేశారు. సైగాన్ ప్రభుత్వం సాయుధ కవ్వింపు చర్యలకు రాజకీయ పరిష్కారావకాశాలను దెబ్బతీస్తే ప్రయత్నాలకు స్పష్టి చెప్పాలని ఆయన పేర్కొన్నారు.

శ్రీ విట్లామ్ మాట్లాడుతూ సోవియట్ యూనియన్, అమెరికాలు తమ మధ్య గల సంబంధాల విషయంలోను, యితరదేశాలతో గల సంబంధాల విషయంలోను నిర్గోన్నిపాటం చాలని కోరారు. ప్రపంచంలో ఎక్కడయినా అనుకోకుండా ఆహార ధాన్యాల కొరత ఏర్పడినట్లయితే ఆ కొరతను తీర్చడానికి అమెరికా, రష్యాలు కనీస ఆహార ధాన్యాల నిల్వను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

జనాభా పెరుగుదల నిరోధానికి ధారియా కొత్త సూచన

